ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

కరీంనగర్

జిల్లా వార్తలు

3

సోమవారం 27 జనవరి 2025



సాంస్కృతిక కార్యక్రమాలను తిలకిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్, సీపీ, కలెక్టర్,ఎమ్మెల్యేలు,మేయర్

జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి



పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జెండా వందనం చేస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి, కేంద్ర మంత్రి బండి సంజయ్, సీపీ అభిషేక్ మొహంతి, ఎమ్మెల్యేలు, అధికారులు, నాయకులు



- 16,565 మంది కూలీలకు 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా'
- పారదర్శకంగా రేషన్‌కార్డుల జారీ
- నియోజకవర్గానికి 3,500 'ఇందిరమ్మ ఇళ్లు'
- గణతంత్ర దినోత్సవంలో కలెక్టర్ పమేలాసత్పతి

కరీంనగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తూ జిల్లా సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఆదివారం జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీసు వందనం స్వీకరించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ వివరించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన జిల్లాలోని 16,565 మంది ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద ఆరు వేల రూపాయల చొప్పున రెండు విడతల్లో ఆర్థిక సాయం చెల్లిస్తామని కలెక్టర్ ప్రకటించారు.

రేషన్ కార్డులకు 40 వేల దరఖాస్తులు

జిల్లాలో కొత్త రేషన్ కార్డుల కోసం, కార్డులలో మార్పులు చేర్పుల కోసం సుమారు 40 వేల మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి పారదర్శకంగా అర్హులకు రేషన్ కార్డులను జారీ చేస్తామని చెప్పారు. జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జిల్లాలో 2.1 లక్షల మంది ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారని, పరిశీలన అనంతరం సమగ్ర విచారణ ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు.

ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలకు రూ. 125.5 కోట్ల లబ్ధి

మహాలక్ష్మి పథకం ద్వారా జిల్లాలో 9 డిసెంబరు 2023 నుంచి ఇప్పటి వరకు 3.14 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, దీంతో మహిళలు 125.5 కోట్ల రూపాయల లబ్ధి పొందారన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 20, 474 మంది పేదలకు ఉచిత చికిత్సను అందించామన్నారు. హుజూరాబాద్ ఏరియా ఆసుపత్రిలో ఉన్నత ప్రమాణాలు పాటించినందుకు నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ అవార్డుకు ఎంపికైందన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా జిల్లాలో 1,43, 899 గ్యాస్ కనెక్షన్లకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్నామన్నారు. గృహజ్యోతి పథకం కింద ఈ పథకంతో 1,6404 కుటుంబాలకు లబ్ధి చేకూరుతోందని, ప్రభుత్వం ఇప్పటి వరకు 5.09 కోట్ల రూపాయలు సబ్సిడీగా చెల్లించిందని తెలిపారు.

79,541 మంది రైతులకు రుణమాఫీ

జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం నాలుగు విడతల్లో కలిపి 79,541 మంది రైతులకు 622.06 కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామని కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. 344 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో 14 కోట్ల రూపాయలతో మౌలిక వసతులు కల్పించామన్నారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 68,488 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి ప్రతి నెలా 396 టన్నుల సన్న బియ్యం సరఫరా చేస్తున్నామన్నారు.

2.36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

వానాకాలం సీజన్లో జిల్లా వ్యాప్తంగా 340 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 2,36,805 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు.11,901 మంది రైతుల నుంచి 72,132 మెట్రిక్ టన్నుల సన్న వడ్లను కొనుగోలు చేశామన్నారు. రూ. 33.12 కోట్ల బోనస్‌ను రైతుల ఖాతాలో జమ చేశామని కలెక్టర్ తెలిపారు.

మహిళలకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు

జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో శుక్రవారం సభ నిర్వహిస్తున్నామన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళందరికీ రూ. 50 వేలు ఖరీదు చేసే 59 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయిస్తున్నామన్నారు.



మహిళా గ్రూప్ సభ్యులకు చెక్ అందజేస్తున్న కలెక్టర్

విద్యా సంస్థల్లో కాన్షియస్‌నెస్ క్లబ్‌లు

మాదక ద్రవ్యాల నివారణకు అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, డిగ్రీ కళాశాలల్లో కాన్షియస్‌నెస్ క్లబ్బులను ఏర్పాటు చేశామన్నారు. 16,319 మంది విద్యార్థులకు డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్,ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మేయర్ యాదగిరి సునీల్‌రావు, అడిషనల్ కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, లక్ష్మికిరణ్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, సీపీ అభిషేక్ మొహంతి, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ పాల్గొన్నారు.



చిన్నారితో బండి సంజయ్







రాజ్యాంగ విశిష్టతను తెలుపుతూ ప్రదర్శన ఇస్తున్న చిన్నారులు, ఒగ్గు డోలు కళాకారుల ప్రదర్శన, సప్తగిరికాలనీ గవర్నమెంట్ హైస్కూల్, కేజీబీవీ కరీంనగర్ విద్యార్థుల నృత్యాలు

ఆకట్టుకున్న స్టాల్స్...

కరీంనగర్ కల్చరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. మెప్మా, గ్రామీణాభివృద్ధి సంస్థ, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ స్టాల్స్‌ను ఏర్పాటు చేవారు. స్వయం ఉపాధి పథకం కింద 12 మంది దివ్యాంగులకు రూ. 50 వేల చొప్పున సబ్సిడీ చెక్కులను కలెక్టర్ పంపిణీ చేశారు.



స్టాళ్లను పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలాసత్పతి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు



కరీంనగర్ కల్చరల్, జనవరి 26 (ఆంధ్ర జ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసి న వివిధ పాఠశాల ల విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అల రించాయి. జనని ప్రియ భారత జనని అంటూ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ విద్యార్థుల నృత్యం, రోడ్డు భద్రత, మాదక ద్రవ్యాలతో అనర్థాలపై ప్రభుత్వ స్కూళ్లలో మాస్క్ ఇనిస్టిట్యూట్ ద్వారా శిక్షణ పొందిన విద్యార్థుల మైమ్ షో అలరించాయి. సైదాపూర్ మండలం వెన్నంపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఒగ్గుడోలు ప్రదర్శనల నిర్వహించారు. స్కూల్ చలే అంటూ సప్తగిరి కాలనీ గవర్నమెంట్ హైస్కూల్, కరీంనగర్ కేజీబీవీ విద్యార్థులు నృత్యాలు చేశారు. మానకొండూరు టీజీడబ్ల్యూఆర్ఎస్ విద్యార్థుల యోగా విన్యాసాలు, భారత రాజ్యాంగ విశిష్టతపై చొప్పదండి టీజీడబ్ల్యూ ఆర్ఎస్ విద్యార్థులు చేసిన నృత్యం అలరించింది.

స్వాతంత్ర్య సమరయోధులకు సన్మానం...



స్వాతంత్ర్య సమరయోధులతో అధికారులు, నాయకులు

కరీంనగర్ కల్చరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతితో పాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు పలువురు స్వాతంత్ర్య సమయోధులను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. సన్మానం పొందిన వారిలో బీరం కనకారెడ్డి, చింత కుంట నరసయ్య, పొన గంటి భారతమ్మ (మొగిలిపాలెం), జనార్దనాచారి (హు జూరాబాద్), వెంకట రాజిరెడ్డి (కనుకులగిద్దె), ఎ రాజలింగం (ఎల్లంపల్లి), బి భాస్కర్‌రావు (కరీంనగర్), భూపతి సత్తమ్మ (హుజురాబాద్) ఉన్నారు. కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుల సంఘం వారసుడు ఉప్పల బాలకృష్ణ పాల్గొన్నారు.

కరీంనగర్ కార్పొరేషన్ ప్రత్యేకాధికారిగా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ నగరపాలక సంస్థ పాలకవర్గ పదవీకాలం ఈనెల 28తో ముగియనుండడంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకాధికారిగా కలెక్టర్ పమేలా సత్పతిని నియమించింది. ఆదివారం చొప్పదండి, హుజూరాబాద్, జమ్మికుంట మున్సిపాలిటీల పాలకవర్గ పదవీ కాలం ముగియడంతో ఆ మూడు మున్సిపాలిటీలకు అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రఫుల్ దేశాయ్‌ని ప్రత్యేకాధికారిగా నియమించింది. కొత్తపల్లి మున్సిపాలిటీ పాలకవర్గ పదవీకాలం ఈనెల 26న ముగిసినప్పటికీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం చేసింది.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

మానకొండూర్/గంగాధర/కరీంనగర్ రూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని ముంజంపల్లి గ్రామంలో ఆదివారం ప్రజా పాలన గ్రామ సభలో రైతు భరోసా, ఇందిరమ్మ, ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల్లో గుర్తించిన లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, డీఆర్డీవో పీడీ శ్రీధర్, ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్‌రెడ్డి, తహశీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీవో కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

- **గంగాధర:** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఆదివారం గంగాధర మండలం కురిక్యాలలో ప్రభుత్వం అందిస్తున్న పథకాల్లో 1,091 మందికి రైతు భరోసా, 146 మందికి కొత్త రేషన్‌కార్డులు, 25 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 16 మందికి ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్‌ను ఏఎంసీ చైర్మన్ జాగిరపు రజితశ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు అందించారు. ప్రజా సంక్షేమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో కురిక్యాల సింగిల్ విండో అధ్యక్షుడు తిరుమల్‌రావు, తహసీల్దార్ అనుపమ, ఎంపీడీవో రాము, ఎంపీవో జనార్దన్‌రెడ్డి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు తోట కరుణాకర్, సింగిల్ విండో ఉపాధ్యక్షుడు భాస్కర్ పాల్గొన్నారు.
- **కరీంనగర్ రూరల్:** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం కరీంనగర్ మండలం బహదూర్‌ఖాన్‌పేటలో గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరయ్యారు. 11 మందికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, 107 మందికి ఇందిరమ్మ ఇళ్లు, 79 మంది కి రైతు భరోసా, 39 మందికి రేషన్ కార్డుల ప్రొసీడింగ్స్ అందజేశారు. మార్చి చివరి వారం వరకు లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో సంజీవరావు, ఎంపీవో జగన్మోహన్‌రెడ్డి, తహసీల్దార్ సీహెచ్ రాజు, ఎంఏవో బి సత్యం, ఏపీవో శోభరాణి, ప్రత్యేక అధికారి వినయసాయి పాల్గొన్నారు.



మానకొండూర్ మండలం ముంజంపల్లి, గంగాధర మండలం కురిక్యాల, కరీంనగర్ రూరల్ మండలం బహదూర్‌ఖాన్ పేటలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యేలు సత్యనారాయణ, మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి

అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి



వశీకర్ (ఫైల్)

మానకొండూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పచ్చునూర్ గ్రామానికి చెందిన కనకం వశీకర్ (13) అనే విద్యార్థి అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు సీఐ లక్ష్మీనారాయణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పచ్చునూర్ గ్రామానికి విద్యాసాగర్ అనే వ్యక్తి మండలంలోని కెల్లేడు గ్రామానికి చెందిన వరలక్ష్మిని వివాహం చేసుకున్నాడు. వీరికి కుమారుడు వశీకర్, కూతురు జన్మించారు. కాగా 2019లో స్వప్న అనే మరో అమ్మాయిని వివాహం చేసుకొని అల్గునూర్‌లో నివాసం ఉంటున్నారు. దీంతో వరలక్ష్మి పిల్లలతో కలిసి తల్లిగారింటికి వెళ్లి జీవిస్తోంది. వశీకర్ తిమ్మాపూర్‌లోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. సంక్రాంతి సెలవులుండడంతో ఇంటికి వచ్చినట్లు తెలిపారు. శనివారం ఇంటిలో ఊయల ఊగుతుండగా చీర మెడకు చుట్టుకొని ఊపిరి ఆడక మృతి చెందాడు. తన కుమారుడు మృతిపై అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేయగా ఆదివారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

కథలాపూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని సిరికొండకు చెందిన కనికరపు నర్సయ్య (32) అనే వ్యక్తి జీవితంపై విరక్తి చెంది ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎస్సై నవీన్ కథనం మేరకు.. భార్యతో కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. కాపురానికి రావడం లేదని భార్యను చితకబాదాడు. ఆమె ఇంటి నుంచి వెళ్లిపోవడంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో శనివారం ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శవాన్ని పోస్టుమార్టంకు పంపి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అదనపు కట్నం వేధింపులు తట్టుకోలేక
వివాహిత బలవన్మరణం

వీణవంక, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చల్లూరు గ్రామంలో ఓ మహిళ అదనపు కట్నం వేధింపులు భరించలేక ఆదివారం ఆత్మహత్యకు పాల్పడింది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. చల్లూరు గ్రామానికి చెందిన మరుపాక రమ్య(26) అనే మహిళలను భర్త సాయికిరణ్ అదనపు కట్నం తేవాలంటూ వేధింపులకు గురిచేశాడు. వేధింపులు భరించలేక ఇంట్లో ఎవరూలేని సమయంలో ఇంట్లోని దూలానికి చున్నితో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి మేనమామ కొమ్ము శ్యామ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్‌ఐ తోట తిరుపతి తెలిపారు.

కిరాణ షాపులో చోరీ

శంకరపట్నం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): శంకరపట్నం మండలంలోని కేశవపట్నంలో శనివారం రాత్రి ఓ కిరాణం షాపులో గుర్తు తెలియని వ్యక్తులు ఐదు లక్షల విలువ చేసే ఆభరణాలు ఎత్తుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్‌ఐ కొత్తపల్లి రవి తెలిపిన వివరాల ప్రకారం గుర్రం అనిత తన ఇంటిలో కిరాణం షాపు నడుపుకుంటూ జీవిస్తోంది. ఈ నెల 25న సాయంత్రం హనుమకొండలోని తన బంధువుల ఇంటిలో ఫంక్షన్‌కు వెళ్లారు. తిరిగి ఆదివారం ఉదయం తన ఇంటికి వచ్చి చూసేసరికి షాపు రేకులకు ఉన్న స్క్రూలు విప్పి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి దొంగతనానికి పాల్పడి షాపులోని బంగారం నగలు, వెండి వస్తువులు, కొంత కిరాణం సామగ్రి ఎత్తుకెళ్లారు. వాటి విలువ రూ. 5లక్షలు ఉంటుందని, గుర్రం అనిత పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదుచేయగా, పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మటన్ దుకాణాలపై అధికారుల దాడులు

కోరుట్ల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మున్సిపల్ అధికారులు పట్టణంలోని మటన్, చికెన్ సెంటర్లలో దాడులు నిర్వహించారు. మటన్, చికెన్ విక్రయిస్తున్న దుకాణదారులకు మున్సిపల్ అధికారులు పినాయిల్‌ను చల్లి స్వాధీనం చేసుకున్నారు. మటన్ యజమానులకు జరిమానాలను విధించారు. మున్సిపల్ కమిషనర్ తిరుపతి అధ్వర్యంలో దాడులను నిర్వహించి జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో శానిటేషన్ బాలే ఆశోక్ కుమార్ సిబ్బంది జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

కోరుట్ల రూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మోహన్‌రావుపేట గ్రామ శివారులోని పోచమ్మ ఆలయ ప్రాంతంలో పేకాట అడుతున్న ఐదుగురిని అరెస్టు చేసినట్లు పోలీసులు ఆదివారం తెలిపారు. ఐదుగురిని అరెస్టు చేసి వారి వద్ద 5,050 రూపాయల నగదును స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రెండు ట్రాలీ ఆటోలు ఢీ

చందుర్తి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): చందుర్తి మండల కేంద్రంలోని రాజీవ్‌గాంధీ బస్టాండ్ వద్ద రెండు ఆటోలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. గ్రామస్థుల కథనం ప్రకారం సిద్దిపేటకు చెందిన ట్రాలీ ఆటో కోరుట్లకు వెళ్లి తిరిగి వెళ్తోంది. చందుర్తికి చెందిన ట్రాలీ ఆటో మల్యాలకు వెళుతుండగా మూలమలుపు వద్ద ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఆటోలు ధ్వంసం కాగా, డ్రైవర్లకు స్వల్ప గాయాలైనట్లు తెలిపారు. ఈ సంఘటనపై విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

కార్గిల్ లేక్ వద్ద అగ్నిప్రమాదం

- 14 గుడిసెలు దగ్ధం.. రూ.5లక్షల ఆస్తి నష్టం



కాలి బూడిదైన వలసకూలీల పూరి గుడిసెలు

సిరిసిల్ల క్రైం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సిరిసిల్ల పట్టణంలోని సాయినగర్‌లో ఆదివారం ప్రమాదవశాత్తు నిప్పంటుకొని 14 గుడిసెలు పూర్తిగా దగ్ధం అయ్యాయి. పట్టణంలోని సాయినగర్, వెంకటరావునగర్‌ల మధ్య గల కార్గిల్ లేక్ వద్ద ఛత్తీస్‌గఢ్ నుంచి వివిధ కూలీ పనుల కోసం సిరిసిల్లకు వలసవచ్చిన కూలీలు పట్టణంలోని కార్గిల్ లేక్ వద్ద గుడిసెలు వేసుకొని నివసిస్తున్నారు. కూలీందరు ఉదయమే పనులకు వెళ్లారు. ఓ గుడిసెలో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించడంతో స్థానికులు చూసి పోలీసులకు, ఫైర్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్‌సిబ్బంది వ్యాపించిన మంటలను ఆర్పివేశారు. అయినప్పటికీ 14 గుడిసెలు, కూలీల కట్టు బట్టలతో సహా ఆహార సామగ్రి , ఇతర వస్తువులన్నీ కాలిబూడిదయ్యాయి. ప్రమాద సమయంలో కూలీలెవరూ గుడిసెల్లో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దాదాపు రూ. 5లక్షల ఆస్థినష్టం వాటిల్లినట్లు ఫైర్ అధికారి నరేందర్ తెలిపారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని వలసకూలీలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రమాదంపై స్పందించిన సిరిసిల్ల ఆర్డీవో రాధాభాయి వెంటనే 14 కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 2వేలు తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు. వలసకూలీలకు రేషన్‌డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి రెండు క్వింటాళ్ల బియ్యం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ లావణ్య, తహసీల్దార్ ఉమారాణి, టౌన్ సీఐ కృష్ణ, ఆర్‌ఐలు శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, కౌన్సిలర్ రెడ్యానాయక్, జిల్లా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డిమల్ల హనుమాండ్లు, టౌన్ అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు ఇంకెన్నాళ్లు?

- ఏడాదిన్నర దాటినా ఎక్కడి పనులు అక్కడే
- చొప్పదండిలో రోడ్డుపైనే పండ్లు, కూరగాయల విక్రయాలు



నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు

చొప్పదండి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): చొప్పదండి పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులు నిలిచిపోయి ఏడాదిన్నర దాటింది. ఎంతో ఆర్భాటంగా పనులను ప్రారంభించి గత 2023 సెప్టెంబరు నెలలో అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో పనులను కాంట్రాక్టర్ నిలిపివేశారు. ఏడాదిన్నర గడిచింది. ఇప్పటికీ పనులు ప్రారంభం కాలేదు. 2023 ఫిబ్రవరిలో అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీ రామారావు చొప్పదండిలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. మూడు కోట్ల రూపాయలను కేటాయించగా వ్యవసాయ మార్కెట్ ఆవరణలో నిర్మాణాన్ని ప్రారంభించారు. ఎన్నికల కోడ్ రావడంతో పనులు నిలిచిపోయాయి. ఆ తర్వాత కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పనులు ప్రారంభం కాలేదు.



రోడ్డుపైనే కూరగాయల విక్రయాలు

● ఇబ్బందిపడుతున్న పట్టణవాసులు

పట్టణంలో కూరగాయల మార్కెట్ లేకపోగా కరీంనగర్-రాయపట్నం రహదారి పైనే క్రయవిక్ర యాలు కొనసాగుతు న్నాయి. పండ్లు, మాంసం విక్ర యాలు ప్రధాన రహదారికి ఇరువైపులా కొనసాగు తున్నాయి. వారసంత కూడా రోడ్డుపైనే కొనసాగు తోంది. రెవెన్యూ కార్యాలయం, మండల పరిషత్, పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంబేద్కర్ స్టడీ సర్కిల్‌కు వెళ్లే పాత గ్రామ పంచాయతీ రోడ్డుపైనే వారసంత ప్రతి శుక్రవారం కొనసాగుతోంది. ఇరుకుగా ఉన్న రోడ్డుపై సంత నిర్వహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇప్పటికైనా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

పెద్ద లింగాపూర్ చెరువుకు నీటి విడుదల

ఇల్లంతకుంట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలోని సదర్ చెరువుకు ఆదివారం అధికారులు నీటి విడుదల చేశారు. రంగనాయకసాగర్ ప్రాజెక్ట్ నుంచి నీటిని విడుదల చేయాలని రైతులు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణను కోరారు. స్పందించిన ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేయించారు. నీటి విడుదలతో భూగర్భ జలాలు పెరుగుతాయని పేర్కొంటూ ఎమ్మెల్యేకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు

ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి కృషి

ఇల్లంతకుంట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కందికట్కూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి కృషిచేస్తానని ఏఎంసీ మాజీ చైర్మన్ చింతపల్లి వేణురావు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలకు రంగులు వేసి రైలుబడిగా మార్చడంతో పలువురు నాయకులు ఆదివారం పాఠశాలను సందిర్శంచారు. రైలుబడిగా మార్చడానికి సహకరించిన వేణురావును ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బద్దం రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు రాజులతో పాటు నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సహకార సంఘాల అక్రమార్కులను వదిలిపెట్టం

- బీఆర్‌ఎస్ నేతల అక్రమాలను బయటపెడతా - ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

జగిత్యాల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గంలో పలు సహకార సంఘాల్లో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టమని, సమగ్ర విచారణ జరిపిస్తామని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల గెస్ట్ హౌజ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2016 సంవత్సరంలో రూ. 60 కోట్ల ప్రతిపాదనలతో ప్రారంభం అయిన రోళ్ల వాగు ప్రాజెక్టు రూ. 160 కోట్లకు వ్యయాన్ని పెంచినప్పటికీ, దాని నిర్మాణాన్ని ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ఆ సమయంలో మంత్రి హోదాలో ఉన్న కొప్పుల ఈశ్వర్ ప్రాజెక్టుకు ఫారెస్ట్ క్లియరెన్స్ తీసుకొని రాలేకపోయారని ఎద్దేవ చేశారు. సహకార సొసైటీల నుంచి రైతుల వారి అవసరానికి లోన్లు తీసుకొని నిబంధనల ప్రకారం వాటిని సాగుకు ఇతరాత్ర అవసరాలకు వినియోగించాల్సి ఉంటుందన్నారు. నియోజకవర్గంలోని ధర్మపురి, పెగడపల్లి, గొల్లపల్లి సొసైటీల్లో గత 10 సంవత్సరాల్లో రైతులు జమ చేసిన డబ్బు ఎంత, ఎంత డ్రా చేశారు, ఎందుకు డ్రా చేశారు... వాటి లెక్కలపై విచారణ జరపాలని హైదాబాద్‌లో సంబంధిత ప్రిన్సిపల్ సెక్రెటరీని కలిసి ఫిర్యాదు చేశానని తెలిపారు. ఉన్నతాధికారులతో కూడిన విచారణ కమిటీ వచ్చి సొసైటీలపై విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారని వివరించారు. ఈ నేపథ్యంలో ఇటీవల బీఆర్‌ఎస్‌కు చెందిన కొందరు నేతలు తమపై అన్యాయంగా విచారణ జరిపించారంటూ హైకోర్టును ఆశ్రయించారన్నారు. తమపై కక్ష సాధింపు చర్యలకు దిగుతున్నారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అనడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనన్నారు. పెగడపల్లి మండల సొసైటీ నుంచి ప్రభుత్వ అనుమతులు లేకుండా రూ. 1.64 కోట్ల డబ్బులను షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి డ్రా చేశారని ఆరోపించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అన్ని సొసైటీల్లో ఎక్కడ కూడా పారదర్శకత లేదని విమర్శించారు. ఇక్కడి గోదావరి నీటిని సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ తరలించినప్పటికీ అప్పటి మంత్రి కొప్పుల ఈశ్వర్ ప్రేక్షక పాత్ర వహించారని విమర్శించారు. ధర్మపురి నియోజకవర్గంలోని సహకార సొసైటీల్లో చోటుచేసుకున్న అక్రమాలపై విచారణ జరిపిస్తామని, బాధ్యులకు చట్టానికి లోబడి నోటీసులు పంపిస్తామని వివరించారు. బీఆర్‌ఎస్ సర్కారు హయాంలో జరిగిన అక్రమాల బాగోతాలను ఎపిసోడ్‌ల వారీగా బయటపెడుతానని హెచ్చరించారు. సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాటిపల్లి శ్రీనివాస్ రెడ్డి, గొల్లపల్లి మండల కాంగ్రెస్ నాయకులు నిశాంత్ రెడ్డి, పెగడపల్లి మండల కాంగ్రెస్ నాయకులు రాములు గౌడ్, గొల్లపల్లి మార్కెట్ కమిటీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రేపు ప్రజాభిప్రాయ సేకరణ

- ఏర్పాట్లను పరిశీలించిన రామగుండం సీపీ ఎం శ్రీనివాస్



ప్రజాభిప్రాయ సేకరణ సభా స్థలాన్ని పరిశీలిస్తున్న సీపీ శ్రీనివాస్

జ్యోతినగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఎన్టీపీసీ ఆధ్వర్యంలో నిర్మించనున్న తెలంగాణ సూపర్ థర్మల్ పవర్‌ప్రాజెక్టు (టీఎస్‌టీపీపీ) స్టేజ్-2కు సంబంధించి ఈనెల 28న జరుగనున్న ప్రజాభిప్రాయ సేకరణ సమావేశ ఏర్పాట్లను ఆదివారం రామగుం డం సీపీ ఎం శ్రీనివాస్ పరిశీలించారు. కలెక్టర్ కోయ శ్రీహర్ష, డీసీపీ చేతనతో కలిసి ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జిల్లా పరిషత్ పాఠశాల మైదానాన్ని సీపీ పరిశీలించారు. సభాస్థలి, వీజీపీ, సాధారణ ప్రజల పార్కింగ్ స్థలం, రూట్‌కు సంబంధించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. త్వరలో ఎన్టీపీసీ నిర్మించనున్న 2,400 మెగావాట్ల టీఎస్‌టీపీపీ రెండో దశ కోసం కోసం 28న పబ్లిక్ హియరింగ్ నిర్వహిస్తున్నారు. పార్కింగ్ ఎక్కడ ఏర్పాటు చేయాలి, బ్యారికేట్ల ఏర్పాటు, సభకు వచ్చే ప్రజలకు ఏర్పాటు చేసే భోజనశాల, సభా స్థలికి వచ్చే మార్గాలను పరిశీలించారు. ఇతరప్రాంతాల నుంచి వచ్చే ప్రజల వల్ల ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై సీపీ అధికారులకు సూచనలు చేశారు. ప్రజాప్రాయసేకరణ ప్రశాంతంగా, సజావుగా జరిగేలా గట్టి బందోబస్తు, పటిష్ట ఏర్పాట్లను చేస్తున్నారు. సీపీ వెంట అడిషనల్ డీసీపీ(అడ్మిన్) సి రాజు, ఎస్‌బీ ఏసీపీ రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసీపీ ఎం రమేష్, ట్రాఫిక్ ఏసీపీ జాడి నర్సింహులు, రామగుండం, గోదావరిఖని సీఐలు ప్రవీణ్ కుమార్, ఇంద్రసేనారెడ్డి, ఎన్టీపీసీ ఎస్‌ఐ ఉదయ్ కిరణ్, మానస, రామగుండం ఎస్‌ఐ సంధ్యారాణి పాల్గొన్నారు.

రామగుండం కమిషనరేట్‌లో సిటీ పోలీస్ యాక్ట్

కోల్‌సిటీ (ఆంధ్రజ్యోతి): రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్లలో సిటీ పోలీస్ యాక్ట్, సెక్షన్ 30 పోలీస్‌యాక్ట్ అమలు చేస్తున్న రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 27వ తేదీ ఉదయం ఆరు గంటల నుంచి 31వ తేదీ ఉదయం ఆరు గంటల వరకు అమలులో ఉంటుందన్నారు. కమిషనరేట్ పరిధిలో ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదన్నారు. కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీసుల అనుమతి తీసుకోవాలని, వివిధ కారణాలు చూపుతూ బంద్‌ల పేరిట బలవంతంగా సంస్థలు, కార్యాలయాలను మూసివేయాలని ఒత్తిడి తేవడం, బెదిరింపులకు పాల్పడే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

ప్రియుడి ఇంటి ఎదుట బైఠాయింపు

ధర్మారం జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేడారంలో ప్రియుడి ఇంటి ఎదుట ప్రియురాలు ఆదివారం బైఠాయించింది. బాధితురాలి వివరాల ప్రకారం.. మండలంలోని బొట్లవనపర్తి గ్రామానికి చెందిన ఆవుల శిరీషకు మేడారం గ్రామానికి చెందిన రాచూరి వెంకటేష్‌తో 2021లో పరిచయం ఏర్పడింది. అప్పటి నుంచి ఇద్దరు కొద్దిరోజుల కలిసి ఉన్నారు. అనంతరం శిరీషాకు హన్మకొండకు చెందిన ఓ వ్యక్తితో 2021 డిసెంబరులో వివాహం అయ్యింది. పెళ్లి అయిన పది రోజులకు శిరీష భర్తకు వెంకటేష్ ఫోన్ చేసి, తన లవర్‌ను నువ్వెలా పెళ్లి చేసుకుంటావని, విడాకులు ఇస్తే పెళ్లి చేసుకుంటానని చేసుకుంటానని అడిగాడు. దీంతో కొద్ది రోజులకు శిరీషకు హన్మకొండ వాసి విడాకులు ఇచ్చాడు. అప్పటి నుంచి వెంకటేష్ శిరీషతో సహజీవనం చేయగా ఓ పాప జన్మించింది. మూడు సంవత్సరాలు సహజీవనం చేస్తున్నాడు. నెల రోజులుగా గొడవలు జరుగుతుండగా ఇరుకుటుంబాలతో పెద్దమనుషుల సమక్షంలో ఆదివారం పంచాయతీ జరిగింది. కాగా శిరీషతో పాటు వారి బంధువులు వెంకటేష్ ఇంటికి రాగా తాళం వేసి ఉంది. దీంతో శిరీష వెంకటేష్ ఇంటి ఎదుట పాపతో కలిసి బైఠాయించింది. వెంకటేష్ తనను వివాహం చేసుకోసుకొని న్యాయం చేయాలని వేడుకుంది. ఆమెకు పెద్దపల్లి జిల్లా ఝాన్సీ లక్ష్మీబాయి మహిళా సంఘం అధ్యక్షురాలు అరికిల్ల రామలక్ష్మి ఆధ్యర్యంలో పది మంది మహిళలు మద్దతు తెలిపారు.

క్షుద్ర పూజల పేరిట మోసం

- ఏడుగురిపై కేసు, నలుగురు అరెస్టు

నస్పూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): క్షుద్రపూజలు నిర్వహించి డబ్బు సంపాదించవచ్చని మాయమాటలు చెప్పి పూజల పేరిట మోసం చేసిన సంఘటన నస్పూర్‌లో జరిగింది. ఘటనకు సంబందించి ఏడుగురు వ్యక్తులపై కేసు నమోదు చేయగా నలుగురిని ఆదివారం అరెస్టు చేసినట్లు ఎస్సై సుగుణాకర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం.. క్షుద్రపూజలు చేస్తే కోట్ల రూపాయల డబ్బు సంపాదించవచ్చని మంచిర్యాల పట్టణానికి చెందిన మాదంశెట్టి ప్రభంజన్‌కు రంజిత్, బాలకృష్ణ నమ్మించారు. వాళ్ల మాటలు నమ్మిన ప్రభంజన్ రెండు లక్షల రూపాయలతో ఈనెల 24న రాత్రి 11 గంటలకు స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన ఐత సత్యనారాయణ ఇంటికి వెళ్లాడు. అక్కడ అప్పటికే పూజారి శీతల్ దత్తాత్రేయ కొరవి ఝాదవ్(మహారాష్ట్ర), దెబ్బటి కిషన్(సీతారాంపల్లి-నస్పూర్) దంతెల ప్రభాకర్, ఎరిసి ప్రశాంతి(జగిత్యాల), రంజిత్, బాలకృష్ణ (మంచిర్యాల) ఉన్నారు. అదేరోజు రాత్రి రెండు గంటల సమయంలో పూజలు ప్రారంభించారు. అనుమానం వచ్చి డబ్బు తీసుకుని వెళ్లిపోయే ప్రయత్నం చేయగా అడ్డుకుని చంపుతామని బెదిరించారు. అక్కడి నుంచి తప్పించుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. శీతల్ దత్తాత్రేయ కొరవి ఝాదవ్, దెబ్బటి కిషన్, ఐత సత్యనారాయణ, ఎరిసి ప్రశాంతిని అరెస్ట్ చేశారు. మరో ముగ్గురు పరారీలో ఉన్నారని ఎస్సై సుగుణాకర్ తెలిపారు.

లేబర్ హెల్త్ క్యాంపును అడ్డుకున్న కార్మిక సంఘాల నాయకులు

- నామమాత్రంగా పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆరోపణ



హెల్త్‌క్యాంపు అధికారులతో మాట్లాడుతున్న కార్మిక, ప్రజాసంఘాల నాయకులు

వీర్నపల్లి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో నామమాత్రంగా నిర్వహిస్తున్న కార్మికుల హెల్త్ క్యాంపును సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎగుమంటి ఎల్లారెడ్డి కార్మిక, ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆదివారం అడ్డుకున్నారు. క్యాంపు ఏర్పాటు చేసి సరైన పరీక్షలు చేయడం లేదని మండిపడ్డారు. హెల్త్ క్యాంపులో మందులు, పరీక్షలు చేసేందుకు పరికరాలు అందుబాటులో లేకుండా పరీక్షలు నిర్వహించడం ఎందుకని ప్రశ్నించారు. కార్మికులను మోసం చేసుకుంటూ ప్రభుత్వం ఉచిత హెల్త్ క్యాంప్ లో ఒక్కొక్క కార్మికుని పేరిట రూ. 3500 వెల్ఫేర్ బోర్డు నుండి తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్మికుల డబ్బులను కార్మిక సంక్షేమానికి మాత్రమే ఉపయోగించాలని డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల నాయకుడు మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కార్మిక శాఖకు మంత్రిని ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వం హెల్త్ క్యాంపులో అన్ని వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో సిఐటియు నాయకులు రాజేష్, నర్సయ్య, నరేందర్, రాజేలయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిపై కేసు

వీణవంక, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మామిడాలపల్లి వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తోట తిరుపతి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మామిడాలపల్లిలో పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్, ట్రాలీని పట్టుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ట్రాక్టర్ డ్రైవర్ గోపిచందర్‌పై, ట్రాలీ ఓనర్ గంగాదేవి సంపత్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

పెద్దపులి కోసం గాలిస్తున్న అధికారులు



పొలంలో అధికారులు గుర్తించిన పులి అడుగులు

కొడిమ్యాల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండాపూర్‌గ్రామ శివారులో ఆవుపై నాలుగు రోజుల క్రితం పెద్దపులి దాడి చేయగా ఆవు మృతి చెందగా అటవీ అధికారులు పెద్దపులి సంచారంపై ఆరా తీస్తున్నారు. జగిత్యాల డీఎఫ్‌వో ఆదేశాలతో కొడిమ్యాల రేంజర్ మొయినుద్దీన్ ఆధ్వర్యంలో డీఆర్వోలు, సెక్షన్ ఆఫీసర్లు, బీట్ అధికారులు, వాచర్లు మూడు రోజులుగా మండలంలోని అటవీ ప్రాంతాన్ని నాలుగు బృందాలుగా విడిపోయి జల్లెడ పడుతున్నా రు. మండలంలోని కొండాపూర్ గ్రామ శివారులో ఆవుపై దాడి చేసిన గుడిసె పరిసర ప్రాంతాల్లో అటవీ అధికారులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను అనుక్షణం పరిశీలిస్తున్నారు. రెండు రోజులుగా పెద్దపులి వస్తున్నట్లు ఆనవాళ్ల ను బట్టి అధికారులు గుర్తించారు. ఆదివారం సాయంత్రం కొడిమ్యాల మండలం దాటి వేములవాడ మండలం నూకలమర్రి అటవీ ప్రాంతానికి పెద్దపులి తరలినట్లుగా అటవీ అధికారులు భావిస్తున్నారు. అడవిలోని మైదాన ప్రాంతంలో, పొలంలో పెద్దపులి అడుగులను అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. పెద్దపులి సంచారంపై అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు.

శివరాత్రికి భారీగా ఏర్పాట్లు

- ముస్తాబవుతున్న వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం
- నాలుగు కోట్ల మంది భక్తులు వస్తారని అంచనా...
- రూ.1.75 కోట్లతో జాతరకు మహా ఏర్పాట్లు

సిరిసిల్ల, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మహా శివరాత్రి వేడు కలకు ఏర్పాట్లు ప్రారంభించారు. ఫిబ్రవరి 25 నుంచి 27 వరకు మహాశివరాత్రి జాతరకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపడుతున్నారు. రూ.1.75 కోట్లతో ఏర్పాట్లు చురుకుగా చేస్తున్నారు. ఈసారి మహా శివరాత్రికి 4లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేసి అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వేములవాడ రాజన్న అంటేనే కోడె మొక్కులకు ప్రత్యేకం కావడంతో అందు కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే ఆలయ ప్రాకారాలు, గోపురాలను అగ్నిమాపక యంత్రా లతో శుభ్రపరిచి రంగులు వేసే పనులు మొదలుపెట్టారు. ఆలయ ప్రాంగణంతో పాటు భక్తులు సేదతీరే ప్రాంతాల్లో చలువ పందిళ్లను



దేవస్థానంలో ఏర్పాట చేసిన చలువ పందిళ్లు

ఏర్పాటు చేశారు. ఏర్పాట్లకు సంబంధించి జా తర సమన్వయ సమావేశాన్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, దేవస్థానం ఈవో వినోద్ రెడ్డిల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై నిర్ణయాలు చేశారు. వేములవాడ దేవస్థానం పరిసరాల్లో రూ.37 లక్షలతో చలువ పందిళ్లు, రూ.20 లక్షలతో శివార్చన సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రధాన దేవాలయానికి రంగులు రూ.7.40 లక్షలు, అనుబంధ దేవాలయాలకు రూ.8 లక్షలు, ధర్మగుండం, ఆర్చీ గేట్లు రంగులకు రూ. 4.50 లక్షలతో పాటు బతుకమ్మ తెప్ప నుంచి తిప్పాపూర్ వరకు అత్యవసరంగా రోడ్డుకు రూ.4.50 లక్షలు, భక్తులకు నీటి సరఫరాకు రూ.4.70 లక్షలు, ఆర్టీసీ బస్టాండ్ నుంచి దేవాలయం పార్కింగ్ స్థలం వరకు ఉచిత బస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటివి చేస్తున్నారు.



జాతర రోజు ప్రత్యేక కార్యక్రమాలు ఇలా...

మహా శివరాత్రి జాతర సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో ఫిబ్రవరి 25 నుంచి 27 వరకు కార్యక్రమాలు నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఫిబ్రవరి 25న రాత్రి 7 గంటలకు ప్రభుత్వ తరఫున, రాత్రి 7.30 గంటలకు తిరుమల తిరుపతి దేవస్థానం వారి ద్వారా శ్రీస్వామివారికి పట్టు వస్త్రాల సమర్పణ ఉంటుంది. 25 అర్ధరాత్రి దాటిన తరువాత (మహా శివరాత్రి రోజు 26న) 12 గంటల నుంచి 2.30 గంటల వరకు స్థానికులకు సర్వదర్శనానికి అనుమతిస్తారు. తెల్లవారుజామున 3.40 గంటల నుంచి 4.30 వరకు సుప్రభాత సేవ, ఆలయ శుద్ధి, ఉదయం 4.30 గంటల నుంచి 6 గంటల వరకు ప్రాతఃకాలపూజ నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు శివదీక్ష స్వాముల దర్శనం, 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు మహాలింగార్చన, రాత్రి 11.35 గంటలకు లింగోద్భవ కాలం నుంచి శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

ఆన్‌లైన్‌లో సేవలు...

వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానానికి వచ్చే భక్తుల కోసం ఆన్‌లైన్ సేవలను కూడా అందుబాటులోకి తెచ్చారు. బ్రేక్ దర్శనం అమలు చేస్తున్నారు. వేములవాడ ప్రధాన ఆలయంతో పాటు భీమేశ్వర, నగరేశ్వర, బద్దిపోచమ్మ దేవస్థానాల్లో జరిగే శాశ్వత పూజల వివరాలు, వసతి గదులు, అద్దెలు, నిత్య పూజల వివరాలు కూడా ఆన్‌లైన్ ద్వారా తెలుసుకోవచ్చు. టికెట్లను కూడా వేములవాడ డాట్ తెలంగాణ డాట్ జీవోవీ డాట్ ఇన్ వెబ్‌సైట్‌లో బుక్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. వేములవాడ దేవస్థానానికి వచ్చే భక్తులకు భీమేశ్వర సదన్ గెస్ట్‌హౌజ్‌లో ఏసీ గదులు, నందీశ్వర ఏసీ గదులు, నాన్ ఏసీ గదులు అమ్మవారి అతిథి గృహం, పార్వతీపురం బ్లాక్ గదులు, లక్ష్మీపార్వతీ కాంప్లెక్స్ గదులు కూడా ఉన్నాయి.

రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ

- కోడెమొక్కు చెల్లించుకున్న భక్తులు



భక్తులతో సందడిగా మారిన రాజన్న ఆలయం

వేములవాడ కల్చరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ నెలకొంది. వివిధ ప్రాంతాల నుంచి శనివారం రాత్రి వేములవాడకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ కల్యాణకట్టలో తలనీ లాలు సమర్పించుకున్న భక్తులు ధర్మగుండంలో పవిత్రస్నానాలు ఆచరించారు. ధర్మదర్శనం, శీఘ్ర దర్శనం క్యూలైన్‌లో భక్తులు శ్రీస్వామి దర్శనం కోసం బారులు తీరారు. శ్రీపార్వతి దేవి అమ్మవారికి ఓడిబియ్యం పోసి కనుములను సమర్పించుకున్నారు. అనంతరం అనుబంధ ఆల యా ల్లో కుంకుమ పూజలో పాల్గొన్న భక్తులు, బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. రాజన్న ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈవో వినోద్‌రెడ్డి నేతృత్వంలో ఏఈవోలు శ్రావణ్ కుమార్, బ్రహ్మన్నగారి శ్రీనివాస్, సూపరింటెండెంట్ తిరుపతిరావు, రాజేందర్, నరేందర్, నర్సయ్య, పీఆర్వో శ్రీకాంత్‌లు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైభవంగా మైలారం మల్లికార్జున స్వామి జాతర



స్వామి వారి ఆలయంలో వేసిన పెద్దపట్నం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

గన్నేరువరం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలం లోని ప్రముఖ శైవక్షేత్రం మైలారం మల్లికార్జున స్వామి జాతరను ఆదివారం ఆలయ కమిటీ ఘనంగా నిర్వహి ంచింది. కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పెద్దపట్నాలు, స్వామివారి కల్యాణం, పల్లకీ సేవ కన్నుల పండుగగా సాగింది. వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై స్వామిని దర్శించుకు న్నారు. అనంతరం వారిని ఆలయకమిటీ సన్మానించి మెమెంటోను అందజేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు వరాల పర్శరా ములు, వివిధ పార్టీల నాయకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఓదెల మల్లన్న క్షేత్రంలో భక్తుల పూజలు

ఓదెల,(ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన భ్రమరాంబ మల్లి కార్జున స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు ఒగ్గు పూజారులతో పట్నాలు వేయించారు. అలాగే ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న అనంతరం భక్తులు కోడే మొక్కులను సమర్పించారు.

ఆలయాల చిత్రకళను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యం



ఆలయం పైన ఉన్న రూపాలను చిత్రిస్తున్న కళాకారులు

ముత్తారం, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఖమ్మంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని సందరెల్లి వద్ద ఉన్న పురాతన ఆలయాలకు టార్చ్ పునర్జీవ సంస్థ ఆధ్వర్యంలో 50 మంది చిత్ర కళాకారులు ఆదివారం సందర్శించారు. వారు మాట్లాడుతూ కాలజ్ఞాన పేరుతో హైదరాబాదు నుండి రెండు రోజుల యాత్రలో భాగంగా సందరెల్లి పురాతన ఆలయాలను సందర్శించామని, అంతరించిపోతున్న ఆలయాల కళను చిత్రకళ ద్వారా ప్రపంచానికి తెలియజేయడంలో భాగంగా సందరెల్లి ఆలయాన్ని సందర్శించామన్నారు ఇక్కడి శిల్పాలను చిత్రీకరించి వాటిని వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. శేష బ్రహ్మం, త్యాగరాజు, నిరంజన్, పోషం, ముకుంద ఆర్ట్ అకాడమీ డైరెక్టర్ రమేష్ కుమార్, ఆర్కియాలజిస్ట్ రవీందర్‌లు పాల్గొన్నారు.

చివరి ఆయకట్టు వరకు నీరందించండి

- లేకుంటే కెనాల్ గేట్లను ఎత్తుతాం
- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గంగుల కమలాకర్

కరీంనగర్ రూరల్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ నియోజకవర్గ పరిధిలో ఎసా ్సరెస్పీ నీరు చివరి ఆయకట్టు వరకు అందిం చేందుకు చర్యలు చేపట్టాలని మాజీ మంత్రి, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలా కర్ ఎస్సారెస్పీ అధికారులను ఆదేశించారు. శ్రీరాంసాగర్ ప్రా జెక్టు నుంచి కాకతీయ కెనాల్ ద్వారా మూడోవిడత నీరు విడుదల కానున్న నేపథ్యంలో కరీంనగర్ మండల రైతులు ఎస్సారెస్పీ నీరు చివరి ఆయకట్టుకు అందడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన వెంటనే ఎస్సారెస్పీ ఉన్నతాధికారులు, పర్యవేక్షక ఇంజనీరుకు ఫోన్ చేశారు. కరీంనగర్ మండలంలోని చివరి ఆయకట్టు వరకు గత కొన్నేళ్లుగా నీరందక పొలాలు వేసుకోలేని పరిస్థితి ఉందని, నీరు అందక పొలాలు ఎండిపోతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఎస్సారెస్పీ డీ86 నుంచి డీ 94 వరకు అన్ని కాలువలకు చివరి ఆయకట్టు వరకు నీటిని అందించాలని లేని పక్షంలో రైతులందరికతో కలిసి స్వయంగా తనే వచ్చి కాకతీయ కెనాల్ గేట్లను ఎత్తుకోవలసివస్తుందని, ఆ సమస్య రాకుండా చూడాలని తెలిపారు.

ఏసీపీ, ఆర్డీవోలకు మెమోలు

కరీంనగర్, జనవరి 26(ఆంధ్రజ్యోతి, ప్రతినిధి): కరీంనగర్‌లో కేంద్ర, రాష్ట్ర మంత్రుల పర్యటన సందర్భంగా జరిగిన తోపులాట విషయంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. ఆ సంఘటన నేపథ్యంలో కరీంనగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసీపీ)వెంకటస్వామితో పాటు, రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్‌కు ఆదివారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మెమోలు జారీ చేశారు. ఈ నెల 24వ తేదీన కేంద్రమంత్రులు మనోహర్‌లాల్ ఖట్టర్, బండి సంజయ్‌కుమార్, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లు నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో పలుమార్లు పోలీసులు తమను తోసివేశారని రాష్ట్రమంత్రులు అసహనానికి గురయ్యారు. ఈ సందర్భంగా లా అండ్ ఆర్డర్, బందోబస్తు ఏర్పాట్లు, హెలిప్యాడ్ వద్ద ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని మెమోలో పేర్కొన్నారు. మంత్రుల పర్యటనకు ముందు రోజు సన్నాహక సమావేశానికి లా అండ్ ఆర్డర్ అండ్ సెక్యూరిటీ ఇన్‌చార్జిగా ఉన్న కరీంనగర్‌టౌన్ అసిస్టెంట్ కమిషర్ ఆఫ్ పోలీస్ వెంకటస్వామి సమావేశానికి హాజరుకాలేదని మెమోలో పేర్కొన్నారు. మూడు రోజుల్లోపు వివరణ ఇవ్వాలని కోరారు. అదేవిధంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మహేశ్వర్‌కు హెలిప్యాడ్ వద్ద ఏర్పాట్లు, కాన్వాయ్ సన్నద్ధం, ప్రముఖుల వేదికల వద్ద ఆహార ఏర్పాట్లు, భద్రత ఆడిట్, ప్రొటోకాల్ సమన్వయం పర్యవేక్షించడంలో రాష్ట్ర మంత్రులు అసంతృప్తి వ్యక్తంచేశారని దీనికి సంబంధించిన వివరాణత్మాకమైన నివేదికను మూడు రోజుల్లో అందించాలని మెమోలు జారీ చేశారు.

ఎన్టీపీసీలో అలరించిన మ్యూజికల్ నైట్



పాడుతున్న గాయని శిరీష

జ్యోతినగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రిపబ్లిక్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం రాత్రి ఎన్టీపీసీ సెయింట్ క్లేర్ స్కూల్ మైదానంలో నిర్వహించిన మ్యూజికల్ నైట్ అలరించింది. ఎన్టీపీసీ జ్యోతిక క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సీజీఎం చందన్ కుమార్ సామంత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సినీ నేపథ్య గాయకులు కౌశిక్, శిరీష, లాస్య ప్రియ సినిమా పాటలు పాడారు. మూడు గంటలపాటు సినీ, జానపద, దేశభక్తి గీతాలు పాడి అందరిని ఆకట్టుకున్నారు.



పాడుతున్న గాయకుడు కౌశిక్

బీజేపీ క్రియాశీల సభ్యత్వం తీసుకున్న కరీంనగర్ మేయర్

భగత్‌నగర్, జనవరి (ఆంధ్రజ్యోతి): కరీంనగర్ మేయర్ సునీల్‌రావు కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి చేతుల మీదుగా ఆదివారం బీజేపీ క్రియాశీల సభ్యత్వం స్వీకరించారు. కరీంనగర్‌లో శనివారం కేంద్ర మంత్రి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరిన సునీల్‌రావు, తన అనుచరులతో కలిసి బీజేపీ సభ్యత్వాలు స్వీకరించారు.

హనుమాన్ ఆలయాభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

హుజూరాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): హుజూరాబాద్ పట్టణంలోని హనుమాన్ ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్‌కు ఆదివారం పాలకవర్గ సభ్యులు వినతిపత్రం అందజేశారు. ఆలయ గర్భగుడి చుట్టూ ఉన్న మండపం చిన్నదిగా ఉన్నందున భక్తులకు అసౌకర్యంగా ఉందన్నారు. ఆలయంలో విశాలమైన మండపం, యజ్ఞశాల నిర్మించాలని, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఆలయంలో మరింత అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొలిపాక శంకర్, బల్లు పున్నంచందర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలి



మాట్లాడుతున్న సీఐ అనిల్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా రవాణ శాఖ అధికారి రంగారావు

సుల్తానాబాద్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తూ ప్రమాదాలకు తావు లేకుండా వాహనాలను నడపాలని జిల్లా రవాణా శాఖ అధికారి రంగారావు అన్నారు. ఆదివారం రవాణా శాఖ, ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో సుల్తానాబాద్‌లో లారీ, వ్యాన్ యజమా నులకు, డ్రైవర్లకు అవగాహనా సదస్సు నిర్వహించారు. జిల్లా రవాణా శాఖ అధికారి మాట్లాడుతూ. వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలని సూచించారు. ఫిట్‌నెస్ లేని వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. పెద్దపెల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ వాహన యజమానులకు, డ్రైవర్ల కు పలు సూచనలు చేశారు. ఎంవీఐ మసూద్, ఏఎంవీఐ మధు తో పాటుగా సుమారు 200 మంది లారీ, వ్యాన్ ల యజమానులు, డ్రైవర్‌లు పాల్గొన్నారు.

బండి సంజయ్ వ్యాఖ్యలు సరికావు

- కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి

సిరిసిల్ల టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి) : లోపాయికారి ఒప్పందాలతో కిషన్‌రెడ్డితో బండి సంజయ్ కూడా జతకట్టాడని కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం సిరిసిల్ల పట్టణం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంపై ఇందిరమ్మ బొమ్మ ఉంటే, రేషన్ కార్డులపైన ప్రధాన మంత్రి మోదీ బొమ్మ వేయకుంటే కేంద్రం నుంచి డబ్బులు ఇవ్వమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భారత దేశంలో తెలంగాణ రాష్ట్రం కూడా ఒక అంతర్భాగం అన్నది గుర్తెరగాలన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి కేంద్రానికి టాక్స్‌లు కడుతున్నాం.. భారత రాజ్యాంగం అనుగుణంగా కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను ఇక్కడ గౌరవిస్తున్నామన్నారు. గత ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న బండి సంజయ్ ఎపుడు కూడా రేషన్ కార్డుల గురించి మాట్లాడలేదని, డబ్బులు బెడ్‌రూం ఇండ్లు ఇస్తానన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదో అడగలేదన్నారు. ఇంటికో ఉద్యోగం అంది ఇవ్వలేదని, ఈరోజు తాము ఇంటికో ఉద్యోగం ఇస్తుంటే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఓర్వలేక పోతున్నారని ఆరోపించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ ఒకటయ్యారని అందరు భావించారన్నారు. అందుకే స్థానికేతరులను ఇక్కడికి తీసుకొచ్చి బీజేపీ అభ్యర్థిగా బండి సంజయ్ నిలబెట్టి కేటీఆర్‌తో లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. బండి సంజయ్ మాట్లాడుతున్న విధానం చూస్తే అది నిజమని అనుమానాలు వస్తున్నా యన్నారు. లోపాయికారి ఒప్పందాల్లో కిషన్‌రెడ్డితో బండి సంజయ్ కూడా జతకట్టాడని ఆరోపించారు. బండి సంజయ్ మాట్లాడిన విధానం భారత రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగించే విధంగా ఉందన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ వెల్ముల స్వరూప తిరుపతిరెడ్డి, డైరెక్టర్ ఎండీ ఖాజా, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, తంగళ్లపల్లి మండల అధ్యక్షుడు జలగం ప్రవీన్, మహిళ జిల్లా అధ్యక్షురాలు కామని వనిత, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆకునూరి బాలరాజు, మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు ఎండీ అహ్మద్, మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య, పీసీసీ మాజీ కార్యదర్శి గడ్డం నర్సయ్య పాల్గొన్నారు.

దేశభక్తి చాటుకున్న కొడుముంజ మత్స్యకారులు



జెండాను ఎగురవేస్తున్న గ్రామస్థులు, మత్స్యకారులు

వేములవాడ టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): మిడ్ మానేరులో ముంపునకు గురైన రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలంలోని కొడుముంజ గ్రామపంచాయతీ కార్యాలయంపై మత్స్యకారులు ఆదివారం త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా కొడుముంజ ముదిరాజ్ సంఘం సభ్యులు, స్థానిక మత్స్యకారులు నీటిపై వెళ్లి ముంపునకు గురైన గ్రామపంచాయతీపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం గ్రామస్థాయి తెప్పల పోటీలో విజయం సాధించిన విజేతలు శ్రీనివాస్, రేగుల మధులను భూమల లక్ష్మణ్, రాగుల ప్రశాంత్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రేగుల పర్శరాములు, గ్రామస్థులు సన్మానించారు.

అమ్మకు ఆత్మ గౌరవం

ధర్మారం జనవరి 26 (ఆంధ్రజ్యోతి) వివిధ పనుల కోసం కార్యాలయానికి వస్తున్న చంటి పిల్లల తల్లుల ఇబ్బందులు చూసిన తహసీల్దార్ ఓ కొత్త ఆలోచనకు శ్రీకారం చుట్టాడు. వారి కోసం పాలిచ్చే గదిని ఏర్పాటు చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో పాలు ఇచ్చేందుకు ప్రత్యేక గదిని ఎమ్మార్వో ఆరీఫొద్దీన్ ఏర్పాటు చేశారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ గదికి తుది రూపును ఇవ్వడంతో రెవెన్యూ అధికారులను పలువురు ప్రశంసిస్తున్నారు.



తల్లి పాలిచ్చు గది వద్ద అధికారులు

మువ్వన్నెల జెండా రెపరెపలు

- ఘనంగా గణతంత్ర వేడుకలు





జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి, ఎమ్మెల్యే, డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, ఆర్డీవో మహేశ్వర్

కరీంనగర్ టౌన్, జనవరి 26: గణతంత్ర వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం, కరీంనగర్ క్లబ్‌లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ వికలాంగులు, వయోవృద్ధుల వసతిగృహంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి పండ్లను పంపిణీ చేశారు. కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, ఉత్తర తెలంగాణభవన్‌లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జాతీయ జెండా ఎగురవేశారు. బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ అనిల్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

బీజేపీజిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జెండా ఎగురవేయగా మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, నాయకులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ చాహత్‌భాజ్‌పాయ్, మేయర్ సునీల్‌రావు, పాలకవర్గసభ్యులతో కలిసి, సునీల్‌రావు క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు.

37వ డివిజన్ కార్యాలయంలో డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరిశంకర్, మున్నూరుకాపు సంఘం, మున్సిపల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్, కరీంనగర్ ఆటో అడ్డాలపై బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ కార్మిక సంఘం విభాగం అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్ రెడ్డితో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. కేడీసీసీ బ్యాంకులో చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, అర్బన్ బ్యాంకులో పీఏసీ చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి జాతీయజెండా ఎగురవేశారు. ఎన్‌పీడీసీఎల్ కార్యాలయంలో ఎస్‌ఈ రమేశ్‌బాబు, గాంధీ క్లబ్ ఆఫ్ కరీంనగర్ జిల్లా కార్యాలయం ఎదుట అధ్యక్షుడు భాస్కర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వాసవిక్లబ్ శాతవాహన అధ్యక్షుడు ఎలగందుల మునీందర్ క్లబ్ కార్యాలయం ఎదుట, కామధేను గోశాల ట్రస్టు ఆధ్వర్యంలో అధ్యక్షుడు దారం వినోద్, టీడీపీ అసెంబ్లీ కార్యాలయంలో సీనియర్ కార్యకర్త కళ్యాడపు ఆగయ్య, జిల్లా సీనియర్ సిటిజన్ కార్యాలయంలో అధ్యక్షుడు సముద్రాల జనార్ధన్ రావు, పొట్టి శ్రీరాముల విగ్రహం వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నగునూరి రాజేందర్, విద్యానగర్ వాసవీమాత ఆర్యవైశ్య అభ్యుదయ సంఘంలో అధ్యక్షుడు గజవాడ ఆంజనేయులు, తెలంగాణ రజక సంఘాల వ్యవస్థాపక అధ్యక్షుడు పూసాల సంపత్ జెండా ఎగురవేశారు.

● విద్యాసంస్థల్లో...

నగరంలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యాసంస్థల అధినేత డాక్టర్ నరేందర్ రెడ్డి,పారమిత విద్యాసంస్థల్లో చైర్మన్ డాక్టర్ ప్రసాదరావు, వివేకానంద విద్యానికేతన్‌లో చైర్మన్ కొమురయ్య, అద్వైత ఇంటర్నేషనల్ స్కూల్‌లో అనుదీప్ సొగాని, మానేరులో చైర్మన్ కడారి అనంతరెడ్డి, వాల్మీకి, నందిని పాఠశాలల్లో చైర్మన్, ట్రస్మా అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు, సాధన స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రావు, భగ వతి, అర్విన్‌ట్రీ విద్యాసంస్థల చైర్మన్ రమణారావు, శ్రీసరస్వతి శిశుమందిర్‌లో అధ్యక్షుడు బల్మూరి కరుణాకర్‌రావు జాతీయ జెండా ఎగురవేశారు. వివేకానంద రెసిడెన్షియల్ సీబీఎస్‌ఈ స్కూల్‌లో ఎన్‌సీసీ కేడెట్ల నుంచి చైర్మన్ సుధాకర్‌రావు గౌరవ వందనం స్వీకరించగా డాక్టర్ నిహారిక జాతీ య పతాకాన్ని ఆవిష్కరించారు. డైరెక్టర్ డాక్టర్ లలిత కుమారి పాల్గొ న్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోనూ జాతీయ జెండా ఆవిష్కరించారు.

కరీంనగర్ రూరల్: కరీంనగర్ మండల పరిషత్‌లో ఆర్డీవో మహేశ్వర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీవో సంజీవరావు, ఎంపీవో జగన్‌మోహన్ రెడ్డి, ఏపీవో శోభరాణి తదితరులు పాల్గొన్నారు.

తీగలగుట్టపల్లి చౌరస్తాలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మూల వెంకట రవీందర్, బొమ్మకల్‌లోని గోకుల్ నగర్‌లో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రైల్వే బోర్డు మెంబర్ పాశం తిరుపతి, కరీంనగర్ వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, నగునూర్ ఎస్‌పీఆర్ స్కూల్‌లో చైర్మన్ డాక్టర్ విజయ మోహన్ రెడ్డి, బిర్లాపాఠశాలలో ప్రిన్సిపాల్ బబితా విశ్వనాథన్ జెండాలను ఎగురవేశారు.

రేకుర్తిలో గ్రామ పంచాయతీ వద్ద కార్యదర్శి పద్మ జెండాను ఆవిష్కరించారు. మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు పాల్గొన్నారు.

కరీంనగర్ అర్బన్: జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నగర కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కొమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం, అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్‌రెడ్డి, కరీంనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆరపల్లి మోహన్ పాల్గొన్నారు.

కరీంనగర్ క్రైం: పోలీస్ హెడ్ క్వార్టర్స్ గార్డ్స్ వద్ద కమిషనర్ అభిషేక్ మొహంతి, కమిషనరేట్ పరిపాలన కార్యాలయం వద్ద అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, జిల్లా జైలులో సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

భగత్‌నగర్/గణేష్‌నగర్: శాతవాహన యూనివర్సిటీ పరిపాలన భవనం ఎదుట ఉపకులపతి ఆచార్య ఉమేష్‌కుమార్ రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్‌తో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. విశ్వవిద్యాలయం ఆర్ట్స్, సామాజిక శాస్త్రాల కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య సూరేపల్లి సుజాత జాతీయ జెండా ఎగురవేశారు.

● సెయింట్‌జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (సీబీఎస్‌ఈ)లో చైర్మన్ డాక్టర్ ఫాతిమారెడ్డి జెండా ఆవిష్కరించారు.

● రేకుర్తిలో బీజేపీ వెస్ట్ జోన్ కన్వీనర్ జాడీ బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు.

● అంబేద్కర్ బస్‌స్టేషన్‌లో ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఖుస్రోషాఖాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజు, డిప్యూటీరీజినల్ మేనేజర్ భూపతిరెడ్డి, రవీందర్, విలాస్‌రెడ్డి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

జాతీయ జెండాకు అవమానం

● ఎగురవేస్తుండగా తెగి కిందపడ్డ పతాకం

సైదాపూర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): సైదాపూర్ మండలంలోని సోమారం గ్రామ పంచాయతీ వద్ద జాతీయా జెండాకు అవమానం జరిగింది. పంచాయతీ కార్యదర్శి ఊసకోయిల రాజీవ్ జాతీయా పతాకం ఎగురవేస్తుండగా జెండా తెగి కింద పడింది.

సీపీఐ కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఆర్‌బీవీఆర్ బీఈడీ ఎడ్యుకేషనల్ కళాశాలలో జాతీయ జెండా ఎగురవేశారు.

కరీంనగర్‌జిల్లా కురుమ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకల్లో కడారి అయిలన్న, బీర్ల బీరయ్య పాల్గొన్నారు.

చిగురుమామిడి: చిగురుమామిడి మండలంలో తహసీల్దార్ రమేష్, ఎంపీడీవో మధుసూదన్, సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ అనిత జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

సుభాష్‌నగర్: టీఎన్‌జీవో భవన్‌లో ఘనత జిల్లా అధ్యక్షుడు, ఎంప్లాయీస్ జేఏసీ చైర్మెన్ దారం శ్రీనివాస్‌రెడ్డి జెండాను ఆవిష్కరించారు.

కరీంనగర్ ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ ఎనమల్ల నరేష్ జెండా ఎగురవేశారు. మెడికవర్ ఆసుపత్రిలో ఆసుపత్రి కార్డియోతొరాసిక్ సర్జన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, సహకార భవనంలో టీసీఎన్‌జీవో అధ్యక్షుడు మహ్మమద్ జలాలుద్దీన్ అక్బర్, జిల్లా సహకార అధికారి రామాంజనేయచార్య.. వాగ్దేవి క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షురాలు రూపశ్రీ జెండాను ఎగురవేశారు.

రైతు సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సమాఖ్య జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు జెండాను ఎగురవేశారు.

హుజూరాబాద్/తిమ్మాపూర్/శంకరపట్నం/హుజూరాబాద్‌రూరల్/సైదాపూర్/జమ్మికుంట/జమ్మికుంటరూరల్/వీణవంక/మానకొండూర్/గన్నేరువరం/ఇల్లందకుంట/రామడుగు: హుజూరాబాద్ ఆర్డీవో రమేష్‌బాబు, మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఎంపీడీవో సునీత, తహసీల్దార్ కనకయ్య, ఏసీపీ శ్రీనివాస్‌జీ, సీఐలు తిరుమల్‌గౌడ్, పులి వెంకట్ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. తిమ్మాపూర్ ఎల్ఎండీ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. శంకరపట్నంలో తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో కృష్ణప్రసాద్ జాతీయ జెండా ఎగురవేశారు. హుజూరాబాద్ మండలంలోని సింగాపూర్ కిట్స్‌లో కళాశాల సెక్రెటరీ వొడితల సతీష్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తుమ్మనపల్లి ఏకశిల పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద చైర్మన్ దొంత సుధాకర్, వెన్కేపల్లి సహకార సంఘం వద్ద చైర్మన్ కొత్త తిరుపతిరెడ్డి, తహసీల్దార్ మంజూల, ఎంపీడీవో యాదగిరి జాతీయ జెండా ఎగురవేశారు. జమ్మికుంట కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్న-కోటి ఆధ్వర్యంలో హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్‌బాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. గాంధీచౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఆయాజ్, పోలీస్‌స్టేషన్‌లో సీఐ రవికుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు. వీణవంకలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్, ఎస్ఐ తోట తిరుపతి జాతీయ జెండా ఎగురవేశారు. మానకొండూర్‌లో తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో వరలక్ష్మి,సీఐ లక్ష్మీనారాయణ, ఏఎంసీ చైర్మన్ మర్రి ఓదెలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గన్నేరువరంలో తహసీల్దార్ ఇప్ప నరేందర్, ఎస్ఐ తాండ్ర నరేష్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంఈవో రామయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఇల్లందకుంటలో తహసీల్దార్ రాణి, ఎంపీడీవో పుల్లయ్య, ఎస్ఐ రాజకుమార్, శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ ఆవరణలో ఈవో సుధాకర్ జాతీయ జెండా ఆవిష్కరించారు. రామడుగలో మండల ప్రత్యేకాధికారి అనిల్ ప్రకాష్, తహసీల్దార్ వెంకటలక్ష్మీ, ఎంపీడీవో రాజేశ్వరి, సింగిల్‌విండో చైర్మన్ వీర్ల వెంకటేశ్వరరావు, ఎస్ఐ శేఖర్, ఎంఈవో వేణుకుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● **చొప్పదండి:** చొప్పదండిలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నవోదయ విద్యాలయంలో ప్రిన్సిపాల్ మంగతాయారు, పోలీస్‌స్టేషన్‌లో సీఐ ప్రకాష్, తహసీల్దార్ నవీన్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ జాతీయ జెండాను ఎగురవేశారు.





జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడికృష్ణారెడ్డి, వైస్ ఛాన్సలర్ ఉమేష్‌కుమార్

ఉత్తమ సేవలకు పురస్కారాలు

కరీంనగర్ టౌన్, జనవరి 26: జిల్లాలో వివిధ రంగాల్లో ప్రజలకు ఉత్తమ సేవలందిస్తున్న 228 మందికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రశంసాపత్రాలు, పురస్కారాలను ప్రదానం చేశారు. జిల్లా పరిషత్ సీఈవో ఎం శ్రీనివాస్, ఆర్డీవో కె మహేశ్వర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నాగార్జున, డీఎస్‌వైవో రాంబాబు, బీసీ సంక్షేమాధికారి ఎం అనిల్‌ప్రకాశ్, జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి పి పవన్ కుమార్, జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి సుధాకర్, సూపరింటెండెంట్ ఎం కాళీచరణ్, చొప్పదండి తహసీల్దార్ కె నవీన్‌కుమార్, సైదాపూర్ తహసీల్దార్ డి మంజుల, చొప్పదండి ఎంపీడీవో ఆర్ వేణుగోపాల్‌రావు, కరీంనగర్ రూరల్ ఎంపీడీవో సంజీవరావు ప్రశంసా పత్రాలు అందుకున్నారు. మిగతా శాఖల వివరాలిలా ఉన్నాయి.

● **రెవెన్యూ విభాగం:** ఆర్ చంపాబాయక్, ఎం భాస్కర్, ప్రణీత్, ఇ వసంత్‌కుమార్, కె.మనోజ్‌రెడ్డి, ఎండీ అల్లాభక్షి, కె కిరణ్‌కుమార్, ఎన్ మల్లేశం, టి మధుసూధన్, జి అశోక్, షేక్ ముజామిన్ అహ్మల్, ఎల్ శ్రీనివాస్, కె రాజ్‌కుమార్, పి భవాని, సైదారింషా అఫ్రీన్, బి దివ్య, డి లీల, బి రజిత, వి భాను ప్రసన్న, ఎ అజయ్‌కుమార్, ఎ సంపత్, పి మణెమ్మ, ఆర్ తిరుపతి, హెచ్ వినయ్‌కుమార్, ఎన్ శ్రీనివాస్, ఎండీ మహసుబుద్దీన్ మోయిజ్, జి మౌనిక, బి స్వాతి, బి స్వాతి, ఎన్ రాజు, జి కోమల, జి సంపతి, డి రవికుమార్, వి రాజేందర్, దయ్యాల రమేశ్

● **పోలీసు శాఖ:** కానిస్టేబుల్స్: ఎం క్రాంతికుమార్, పి మనోహర్, యు రమేశ్, పి శ్రీనివాస్, ఎండీ అఫ్జల్, ఎండీ యూసుఫ్, బి మల్లయ్య, కె రాజు, ఎం శ్రీను, ఎన్ కిషన్, ఎస్ ప్రసాద్, కె రవి, ఎం రాంగోపాల్, సీహెచ్ శ్రీనివాస్. హెడ్ కానిస్టేబుల్స్: పి తిరుపతి, ఎండీ బగ్దాద్, బి కరుణాకర్, ఎన్ రమేశ్, బి ప్రవీణ్‌కుమార్, ఎండీ హజీ, పి వెంకటస్వామి, ఎ రాకేశ్, ఎ రమేశ్, ఎం స్వామి, ఎఆర్ఎస్ఐ ఎండీ అబ్దుల్ ఖుద్దూస్, హెచ్‌సీ కె సారంగపాణి, పీసీ డీ రాజ్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్ ఎం కీర్తన, ప్రోగ్రామర్ ఎస్ ప్రవీణ్‌కుమార్. జిల్లా జైలు అధికారి పి శ్రీనివాస్, వార్డర్ వి సతీష్, జి సుభాష్‌చంద్ర, పీటీసీ డీఎస్పీలు బి మోహన్, జె శివరామయ్య, ఇన్‌స్పెక్టర్లు ఎన్ శ్రీనివాస్, ఎం ప్రవీణ్‌రాజు, ఎం శ్రీనివాస్, ఏఆర్ ఆర్ఐ ఎన్ రమేశ్, ఆర్ఎస్ఐలు జె పరుశరాం, టి రమేశ్, ఎండీ మొహిస్‌ఖాన్, హెడ్‌కానిస్టేబుల్ ఎం సతీష్, కానిస్టేబుల్స్ డి దేవేందర్, బి రంజిత్, రిజినల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ తహసీల్దార్ ఎ దినేష్‌చంద్ర, కానిస్టేబుల్ ఎం అనిల్‌కుమార్, ఇంటెలిజెన్సు విభాగంలో జడ్ఐ ఎం నరేశ్, ఎస్ఐ శ్రీకర్, ఏఎస్ఐ మల్లేశ్వర్, హెడ్‌కానిస్టేబుల్ ఎం శ్రీనివాస్, కానిస్టేబుల్స్ ఎస్ మహేందర్, పి అనిల్‌కుమార్

విద్యాశాఖ: జూనియర్ అసిస్టెంట్ ఎ నారాయణ, జూనియర్ లెక్చరర్ ఎస్ కృష్ణవేణి, ఎస్సారార్ ప్రభుత్వ కళాశాల పీడీ నాగేశ్వర్‌రావు, సీనియర్ అసిస్టెంట్ శంకరమ్మ, మహ్మద్ ఫసియుద్దీన్, శాతవాహన యూనివర్సిటీలో రిజిస్ట్రార్ పీఏ సీహెచ్ శ్రీకాంత్, డేటా ఎంట్రీ ఆపరేటర్ అమ్జద్‌ఖాన్, ఎం మాధురి, డిఎల్ జోనల్ ఆఫీసర్ జోన్-3 టీజీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్ డీఎల్ జి సమత, సూపరింటెండెంట్ జి శ్రీనివాస్, తిమ్మాపూర్ బాలికల కళాలల జేఎల్ నాగమణి, మెడికల్ కళాశాల ప్రొఫెసర్ ఆర్ శంతన్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ కె సత్యనారాయణ, టి.భవాని, ఏవో ఎంఏ బారి

వైద్య ఆరోగ్యశాఖ: గంగాధర పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ శ్వేతారాణి, పెర్కపల్లి సబ్‌సెంటర్ ఎంపీహెచ్‌ఏ పద్మ, రేకుర్తి యూపీఎస్‌సీ ఆశ బి అంజలి, కొండపాక ఆశ డి సరిత, టీంలీడర్ అంజనేయులుగౌడ్, జిల్లా ప్రధాన ఆసుపత్రి సీఎస్ డాక్టర్ వై వణిలత, టైపిస్టు కె రమాదేవి, స్టాఫ్‌నర్సులు శ్రీవిద్య, యేసుమణి, ఖాలీద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎ సుహాసిని, హెచ్‌వోడీ ప్రొఫెసర్ ఆర్ శంతన్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నళిని జయంతి, డాక్టర్ ఎస్ రాజ్‌కుమార్, డాక్టర్ బి శేఖర్‌రావు, డాక్టర్ ఎన్ షాలినీప్రియ, ఏవో ఎం బాలగంగాధర్, సీనియర్ అసిస్టెంట్ ఎంఏ ముక్తార్ పాషా, సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ ఎ మాధవి, ఎన్ ప్రకాశం, 108 సర్వీసు విభాగంలో ఈఎంటీ ఎల్ శ్రీధర్, పైలెట్ ఎన్ రమేశ్, వేణుగోపాల్‌రాజు (ఈఎంటి), డాక్టర్ అసోసియేషన్ విభాగంలో పీఆర్‌వో ఎస్ వినయ్, సీనియర్ అసిస్టెంట్ ఆర్ ప్రవీణ్, కంప్యూటర్ ఆపరేటర్ పి శ్రీనివాస్,

● **కరీంనగర్ మున్సిపల్ కార్యాలయం:** పీహెచ్‌సీ వర్కర్ ఎలగందుల నారాయణ, డ్రైవర్ లింగంపల్లి శంకరయ్య, పంపు ఆపరేటర్ శేఖ్ వాజిద్, హరితహారం వర్కర్ దాసరి రాజయ్య, డీఆర్ఎఫ్ టీం మెంబర్ బాబు, క్లర్కు మధు, జూనియర్ అసిస్టెంట్ రాజేందర్‌కుమార్, హుజూరాబాద్ మున్సిపల్ జవాన్ పి రాజు, సిస్టమ్ మేనేజర్ ఎం వెంకటసాయిరాం.

● **వివిధ శాఖల్లో:**

గిరిజన సంక్షేమశాఖలో బి శ్రీనివాస్, కె శారద, సీహెచ్ అనురాధ, శంకరయ్య. టిఎస్‌సీఎస్‌సీఎల్‌లో ఎస్ సాయినాథ్‌రెడ్డి, బి వినోద్. సర్వేలాండ్ రికార్డు కార్యాలయంలో చైన్‌మన్ బి విజయ, ఎక్సైజ్‌శాఖలో ఎన్ సాయికృష్ణ, జి శ్రీనివాస్, జిల్లా అగ్నిమాపకశాఖలో సీహెచ్ నరేందర్, కె లక్ష్మారెడ్డి, వి శ్రీనివాస్, పి రాజయ్య, ఎన్‌పీడీసీఎల్‌లో ఎస్ సత్యనారాయణ, ఎండీ సాదిఖ్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ డి.విజయలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్ వి.శ్రావణ్‌కుమార్, రికార్డు అసిస్టెంట్ యూసఫ్‌బిన్ మోసిన్, జడ్పీ సూపరింటెండెంట్ సీహెచ్ వరప్రసాద్, సయ్యద్ గయాసొద్దీన్, డీపీవో కార్యాలయంలో ఎండీవో శంకరపట్నం కె ప్రభాకర్, వెదిర పంచాయతీ సెక్రటరీ ఎం మల్లికార్జున్, రాములపల్లి పంచాయతీ సెక్రటరీ జి మనోహర్‌రెడ్డి, చిగురుమామిడి మల్టీపర్పస్ వర్కర్ ఎం పరుశరాములు, సైదాపూర్ మల్టీపర్పస్ వర్కర్ జి పుష్ప. జిల్లా రవాణాశాఖలో హెడ్ ట్రాన్స్‌పోర్టు కానిస్టేబుల్ బి శ్రీనివాస్, రికార్డు అసిస్టెంట్ బానోతు గంగాధర్, జిల్లా సహకారశాఖలో సీనియర్ ఇన్‌స్పెక్టర్లు ప్రసూన, రఫీకాన్సరీనా. డీఆర్డీఏలో అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ పి కృష్ణ, రూరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ అడిషనల్ డీఆర్డీవో పి సునిత, ఎం లింగమూర్తి, కె నరోత్తమ్‌రెడ్డి, ఏపీఎంలు భువనచంద్ర, వి లావణ్య, జి ఎల్లయ్య, సంపత్, తిరుపతి, మెప్మా జె సతీష్, పి స్వరూప. జిల్లా భూగర్భజల కార్యాలయంలో కె వెంకటేశ్వర్లస్వామి, జిల్లా వ్యవసాయశాఖలో జె సురేందర్, ఎఈవోలు ఎం మహేందర్, జి సుమాంజలి, వైదేహి, సీహెచ్ వేణుగోపాల్, జిల్లా హార్టికల్చర్ కార్యాలయంలో ఎ అనిల్‌కుమార్, జిల్లా కో శాధికారికార్యాలయంలో కె మాధవి, ఎ రమాదేవి, సీపీవో కార్యాలయంలో ఎన్ స్వప్న, పవన్. డీఎఫ్‌వో కార్యాలయంలో వి నరేందర్‌రావు, మహ్మద్ జియోద్దీన్ రజ్వీ, డి భూమయ్య, డీడబ్ల్యూవో కార్యాలయంలో కె కస్తూరి, బి విజయ, అంగన్‌వాడీ టీచర్ పబ్బు స్వరూప, పోషన్ అభియాన్‌లో కె సతీష్, హుజురాబాద్‌లో ఎం రమేశ్ (ఆపరేషన్ స్మైల్), ఆయా ఎ శారద, జూనియర్ అసిస్టెంట్ కె నర్సయ్య, మేనేజర్ ఎ సురేందర్‌రాజు, లైబ్రరీయన్ ఎండీ యూసుఫ్‌అలీ, మైనార్టీ వెల్ఫేర్ కార్యాలయంలో ఉర్దూ ఆఫీసర్ ఎండీ అఖిల్ అహ్మద్, జిల్లా యువజనకేంద్రా విభాగంలో హెడ్మాస్టర్ ఎం.లీలాప్రసాద్, డీపీఆర్వోలో జూనియర్ అసిస్టెంట్ డి రాజ్‌కుమార్, రికార్డు అసిస్టెంట్ చిట్టమ్మ. జిల్లా మార్కెటింగ్‌శాఖ కార్యాలయంలో జి వినీత్, పశుసంవర్ధకశాఖలో కేవీ సాంబారావు, సూపరింటెండెంట్ ఎం జగన్, లైవ్‌స్టాక్ ఆఫీసర్ సీహెచ్ భాగ్య, ఎల్ఎండీ ఇరిగేషన్‌శాఖ కార్యాలయంలో వి శంకరయ్య, పి శ్రీనివాస్, సీహెచ్ రమేశ్, ఐఎన్‌సీఏడీ శాఖలో జి.రమేశ్, ఎన్ మనోజ్‌కుమార్, సీహెచ్ రవీందర్‌గౌడ్.

ఆర్‌అండ్‌బీశాఖ కార్యాలయంలో జి సతీష్, కె రవి, లీడ్ బ్యాంకు కార్యాలయంలో పి మణికాంత్, బి క్రాంతి, ఎండీ సర్వర్, కె సునిత అమరావతి, బోత్‌మంజ్, వై ప్రణీత, ఖాదీర్ ఫారుఖీ, జె ముత్యం, గీత. నెహ్రూ యువకేంద్రలో పి రాజ్‌కుమార్, కార్మికశాఖ కార్యాలయంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ రఫీ మహ్మద్, గృహనిర్మాణశాఖ కార్యాలయంలో చీల మమత, బాలాజీ.

● ఇతరులు: అన్నపూర్ణ సేవాసమితి బృందం, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ మురహరి శ్రీనివాస్, హ్యాండీకాఫ్ట్ శీలం రాజు, లయన్ డిస్ట్రిక్ట్ చీఫ్ కో ఆర్డినేటర్ రావికంటి కృష్ణకిశోర్, గాయకులు సల్వాజి సంధ్య, వి గోపాల్‌రావు, డప్పు విభాగంలో అందాసి నారాయణ, మేకప్ విభాగంలో కురిక్యాల దామోదర్, కళాకారులు, జానపదం నుంచి జి కృపాదానం, డ్యాన్సర్ విభాగంలో సంగం రాధాకృష్ణ, ఫౌండర్ మోడ్రన్ స్కూల్ అనసూరి భూనాథాచారి కలెక్టర్ నుంచి ప్రశంసాపత్రాలను స్వీకరించారు.

కళా సిల్క్ చేనేత హస్తకళా ప్రదర్శనకు స్పందన



చీరలను కొనుగోలు చేస్తున్న మహిళలు

కరీంనగర్ టౌన్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): నగరంలోని శ్రీరాజరాజేశ్వర కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కళా సిల్క్ చేనేత హస్తకళా ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంటుంది. పది రాష్ట్రాల్లో తయారు చేసిన చేనేత దుస్తుల అమ్మకాలతోపాటు స్టోన్, జువెల్లరీస్, కుర్తా, డ్రెస్ మెటీరియల్, డోర్ కర్టన్స్, పెరల్స్, ఉడెన్ హ్యాండ్ క్రాఫ్ట్, బంజారా కోల్‌కత్తా బ్యాగ్స్, జైపూ రీ రాంజీ, ఒరిస్సా హ్యాండ్ క్రాఫ్ట్ వస్తువులు ప్రదర్శనలో లభిస్తాయని, ప్రత్యేక డిస్కౌంట్ ఇస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే

చొప్పదండి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. ఆదివారం మండలంలోని చిట్యాలపల్లిలో రైతు భరోసా, రేషన్‌కార్డుల, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. కలెక్టర్ పమేలా సత్పతి పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్/శంకరపట్నం/సైదాపూర్/రామడుగు/తిమ్మాపూర్/చిగురుమామిడి/ గన్నేరువరం/వీణవంక /భగత్‌నగర్: హుజూరాబాద్ మండలం ధర్మరాజుపల్లిలో, శంకరపట్నం మండలం ఇప్పలపల్లిలో, సైదాపూర్ మండలం వెన్కేపల్లిలో, రామడుగు మండలం దేశ్‌రాజ్‌పల్లిలో, తిమ్మాపూర్ మండలం కొత్తపల్లిలో, చిగురుమామిడి మండలం గునుకులపల్లె, గన్నేరువరం మండలం గుండ్లపల్లి, వీణవంక మండలం శ్రీరాములపేట, కొత్తపల్లి మండలం బద్దిపల్లిలో లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలను అధికారులు, కాంగ్రెస్ నాయకులు అందజేశారు.

'మేయర్ పార్టీ వీడడంతో బీఆర్‌ఎస్‌కు నష్టం లేదు'

కరీంనగర్ టౌన్, జనవరి 26: మేయర్ యాదగిరి సునీల్‌రావు బీఆర్‌ఎస్‌ను వీడినంత మాత్రనా పార్టీకి నష్టం లేదని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడా మాజీ చైర్మన్ జీవీ రామకృష్ణారావు అన్నారు. ఆదివారం నగరంలోని ఓ హోటల్‌లో మాట్లాడారు. సునీల్‌రావు వంటివారు పోతే పార్టీకి జరిగే నష్టమేమి లేదని, అధికారం ఉన్నా లేకున్నా పార్టీపై అభిమానంతో బలమైన కేడర్ అండగా ఉందన్నారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

జమ్మికుంట, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జమ్మికుంట పట్టణంలోని కొండూరి కాంప్లెక్స్‌లో గల దుర్గ మల్టీస్పెషాల్టీ ఆసుపత్రిలో మేనేజింగ్ డైరెక్టర్ పడాల కిరణ్‌గౌడ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జాయింట్ రిప్లేస్మెంట్ సర్జన్ డాక్టర్ జి రాజేష్‌కుమార్ సుమారు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదానంతో ప్రాణదాతలు కావాలి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న వి నరేందర్‌రెడ్డి

భగత్‌నగర్, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): ఆపద సమయంలో రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ, పీజీ కళాశాలల్లో అల్ఫోర్స్ జాతీ యసేవా పథకం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గోలి శ్రీనివాస్, బి అనిల్, రజిత, అధ్యాపకులు, లియోక్లబ్ ప్రతినిధులు, సూర్యనగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు 'ప్రశంస'



కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా ప్రశంసపత్రం అందుకుంటున్న జడ్పీ సీఈవో శ్రీనివాస్



మహేశ్వర్ ఆర్డీవో, కరీంనగర్ | స్వరూపారాణి, కరీంనగర్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ | రాంబాబు, డిస్ట్రిక్ యూత్ ఆఫీసర్ | అనిల్ ప్రకాశ్, డిస్ట్రిక్ బీసీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ | పవన్‌కుమార్, జిల్లా మైనారిటీ ఆఫీసర్ | అయాజ్ మున్సిపల్‌కమిషనర్ జమ్మికుంట



సుధాకర్, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ | కాళీచరణ్, కలెక్టరేట్ సూపరింటెండ్ | నవీన్‌కుమార్, తహసీల్దార్, చొప్పదండి | డి.మంజుల, తహసీల్దార్, సైదాపూర్ | మౌనిక, సర్వేయర్ మానకొండూర్ | మహసిబుద్దీన్ మోయిజ్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్



శ్రీనివాస్, కానిస్టేబుల్ | స్వప్న, కానిస్టేబుల్ | శ్రీనివాస్, ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ | స్వాతి,టైపిస్ట్, ఆర్డీవో కార్యాలయం | రమేష్, ట్రాఫిక్, కానిస్టేబుల్ | కె.శారద, హెచ్‌డబ్ల్యూవో | లీలాప్రసాద్, హెచ్ఎం, రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ | నరేశ్‌రెడ్డి, సీఐ, ఇంటెలిజెన్స్ | శ్రీనివాస్, సీఐ, ఇంటెలిజెన్స్ | జి.సతీశ్, డీఏవో, ఆర్‌అండ్‌బీ | ఎం.భాస్కర్, కలెక్టర్ క్యాంపు ఆఫీస్ డ్రైవర్



శంకరమ్మ | ఎన్.రమేశ్, పోలీస్ అధికారి | లింగంపల్లి శంకరయ్య, డ్రైవర్ | ఎండీ యూసుఫ్, పీసీ | శ్రీవిద్య, స్టాఫ్ నర్స్ | జి.వి. కృపాదానం | ఎం.కస్తూరి, సీడీపీడీవో | సి.స్వరూప, అంగన్‌వాడీ టీచర్ | రమేశ్, పీసీ | ఎన్.రమేశ్, హెచ్‌సీ | కృష్ణ కిషోర్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు

విద్యార్థుల సేవలకు ముందుండాలి



పాఠశాలకు బెంచీలను అందిస్తున్న మాజీ సర్పంచ్ విజేందర్‌రెడ్డి

గంగాధర, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): పాఠశాలలో విద్యార్థుల సేవలకు దాతలు ముందుండాలని మాజీ సర్పంచ్ కంకణాల విజేందర్‌రెడ్డి అన్నారు. గంగాధర మండలం గట్టుబూత్కూర్ పాఠశాలను దత్తత తీసుకుని దశలవారీగా పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలను మెరుగు పరుస్తున్నారు. ఈక్రమంలో విద్యార్థులకు 25 వేల విలువైన డెస్క్ బేంచీలను ఆదివారం అందించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యప్రకాశ్, మాజీ వైస్ ఎంపీపీ రాజగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు, యువత పాల్గొన్నారు.